

'యాదగిరి ఎమ్మెల్యేను అరెస్టు చేయాలి'


రాయచూరు, ఆగస్టు 5 : సబ్ ఇన్‌స్పెక్టర్ పరశురామ్ చావుకు కారకులైన యాదగిరి ఎమ్మెల్యే చెన్నారెడ్డి ఆయన కుమారుడు పంపనగౌడను వెంటనే అరెస్టు చేయాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. యాదగిరి ఎస్ఐ చావును నిరశిస్తు సోమవారం నగరంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద వివిధ సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మా ట్లాడుతూ ఇటీవలే యాదగిరి పట్టణ ఎస్ఐగా వచ్చిన పరశురామ్ ఇదే స్టేషన్‌లో కొనసాగాలంటే తమకు కప్పం చెల్లించాలంటు ఎమ్మెల్యే ఆయన కుమారుడు డిమాండ్ చేయడం దౌర్భాగ్యమన్నారు.


ఆల్మట్టి డ్యామ్

కృష్ణమ్మపై చిన్నచూపేల..?

- ప్రభుత్వాల నిర్లక్ష్యం
- ముందుకు సాగని కృష్ణానది ప్రాజెక్టులు
- 19కు పైగా జిల్లాలకు కృష్ణ జీవనాడి
- ఐదు జిల్లాల్లోనే కావేరి ప్రభావం
- కావేరికే అగ్రతాంబూలం
- అనుబంధ ప్రాజెక్టులన్నీ పూర్తి

కేఆర్ఎస్ డ్యామ్



బెంగళూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రధాన నదుల్లో కృష్ణ, కావేరి ముఖ్యమైనవి. కావేరి నదికి అనుబంధమైన జలాశయాలకు నీరు చేరితే వాయనం సమర్పిస్తున్నారు. కావేరి నదికి, దాని అనుబంధ జలాశయాలకు ఇచ్చిన ప్రాధాన్యత పాలకులు కృష్ణానదికి ఇవ్వలేదనే విమర్శలు ఉన్నాయి. కావేరికి అనుబంధమైన ప్రాజెక్టులన్నీ దాదాపు పూర్తయ్యాయి. కానీ, కృష్ణానది ఎక్కువ జిల్లాలను ప్రభావితం చేస్తూ జీవనాడిగా కొనసాగుతున్నా పాలకులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు. కృష్ణా నదికి ఈ భాగ్యం ఎప్పుడో అనేది సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. కావేరికి అనుబంధమైన కేఆర్ఎస్, కబిని జలాశయాలకు ఇటీవల ముఖ్యమంత్రి సిద్దరామయ్య, డీసీఎం, జలవనరులశాఖ మంత్రి డీకే శివకుమార్ వాయనం సమర్పించారు. 1956లో రాష్ట్ర పునర్నిర్మాణం జరిగినప్పటి నుంచి కావేరి, కృష్ణ కర్ణాటకకు రెండు కళ్లులాంటివని చెబుతున్నారు. కావేరి నదికి సంబంధించిన అంశంపై వచ్చే స్పందన కృష్ణ నది అంటే అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కావేరి నది ఐదు జిల్లాలకు మాత్రమే జీవనదిగా ఉంది. కానీ కృష్ణ 19కు పైగా జిల్లాలలకు అంటే రాష్ట్రంలో సుమారు 70 శాతానికి జీవనాడిగా కొనసాగుతోంది. రాజుల కాలంలో ప్రారంభమైన కావేరి ప్రాజెక్టులు దాదాపు పూర్తయ్యాయి. మేకెదాటు మాత్రమే పెండింగ్‌లో ఉంది. రాష్ట్రం ఏర్పడి 70 ఏళ్లు పూర్తవుతున్నా కృష్ణకు సంబంధించి ఏ ప్రాజెక్టు కూడా సంపూర్ణంగా పూర్తి కాలేదు. కృష్ణ నుంచి వచ్చే నీటిలో సద్వినియోగం కాకుండా సుమారు 400-500 టీఎంసీలు సముద్రం పాలవుతోంది. కృష్ణ ఎగువ ప్రాజెక్టు ద్వారానే న్యాయమూర్తి బ్రిజేశ్‌పటేల్ కమిషన్ తీర్పు ఇచ్చి 14 ఏళ్లు పూర్తయ్యింది. కమిషన్ ప్రకారం ఆల్మట్టికి కేటాయించిన 173 టీఎంసీలు ఇప్పటికీ సద్వినియోగం చేసుకోవడం సాధ్యం కావడం లేదు. ఇటీవల కావేరికి వాయనం సమర్పించిన వేళ డీసీఎం, జలవనరులశాఖ మంత్రి డీకే శివకుమార్ కావేరితల్లి పొంగి ప్రవహిస్తోందని, కన్నడనాడు సమృద్ధి అవుతోందని అన్నారు. అంటే కావేరి నదితోనే రాష్ట్రమంతటా జీవనం సాగిస్తుందనే భావం. రాష్ట్రంలోని 7 ప్రధానమైన నదుల పరీవాహకం 1,90,500 చదరపు కిలోమీటర్లలో కావేరి తీరం 36,010 చదరపు కి.మీ. మాత్రమే. రాష్ట్రంలో ఏటా 3,438 టీఎంసీల నీరు లభ్యం కానుండగా కావేరి ద్వారా లభించేది 387.7 టీఎంసీలు, కృష్ణలో లభించేది 969.44 టీఎంసీలు. కృష్ణ నదికి అనుబంధంగా విజయపురలో ఆల్మట్టిని 519 అడుగుల ఎత్తుతో నిర్మించారు. తద్వారా 123 టీఎంసీల నీరు నిల్వ సామర్థ్యం ఉంది. 524 అడుగులకు పెంచుకుని 300 టీఎంసీల సామర్థ్యం చేసుకోవాలనే ప్రయత్నాలు సాధ్యం కాలేదు. కావేరి నదికి అనుబంధమైన కేఆర్ఎస్ ప్రాజెక్టులో 48 టీఎంసీలు మాత్రమే వినియోగానికి అవకాశం ఉంటుంది. కావేరి నదిని అభిమానించడంలో తప్పులేదు. కానీ దూరదృష్టి లేకుండా కృష్ణ నదికి అనుబంధమైన ప్రాజెక్టుల ద్వారా సమగ్రంగా సద్వినియోగం చేసుకోకపోవడంతో ఉత్తరకర్ణాటక ప్రాంతం ఇంకా వెనుకబడే ఉంది. ఉత్తర కర్ణాటకకు చెందినవారే జలవనరులశాఖ మంత్రిగా కొనసాగినా రాష్ట్రమంతటికి ప్రాధాన్యత ఇచ్చేలా వ్యవహరించారు. హెచ్‌కే పాటిల్ జలవనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కావేరినదికి అనుబంధంగా పలు పనులు చేశారు. బసవరాజ్ బొమ్మై మంత్రిగా ఉన్నప్పుడు కేఆర్ఎస్ గేట్లలో పగుళ్లు రావడంతో వెనువెంటనే మరమ్మతులు చేయించారు. కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కావేరి జలాలను చెరువులకు మళ్లించే పథకానికి శ్రీకారం చుట్టారు. ఎంబీ పాటిల్ జలవనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎత్తిపోతల పథకాన్ని ఒక దశకు తీసుకొచ్చారు. ఆయన కాలంలోనే కావేరిపై కోర్టులో వివాదాలు కొనసాగాయి. స్వయంగా సుప్రీంకోర్టుకు హాజరై న్యాయవాదుల సలహాలతో తీర్పు రాష్ట్రానికి అనుకూలం వచ్చేలా చేశారు. కావేరి జలాశయాలకు 270 టీఎంసీలు కోటా పంపిణీ కాగా 14.75 టీఎంసీలు అధికంగా లభించింది. దీనికితోడు 4.5 టీఎంసీలు బెంగళూరుకు లభించడం ద్వారా 23 టీఎంసీల నీరు బెంగళూరుకు ఉపయోగించేలా వీలైంది. సాధారణంగా తమిళనాడుకు 192 టీఎంసీలు వదలాల్సి ఉండగా మార్పు తర్వాత 177.25 టీఎంసీలకు తగ్గింది. ఉత్తర కర్ణాటక పరిధిలో ఏడు దశాబ్దాలు పూర్తి అవుతున్నా సంపూర్ణంగా నీటిని సద్వినియోగించుకునేలాంటి ప్రాజెక్టులు సాధ్యం కాలేదు. వెనుకబడిన ఉత్తరకర్ణాటకకు ఎప్పుడు మోక్షం లభిస్తుందనే వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గత ఏడాది కేంద్ర బడ్జెట్‌లో కృష్ణ ఎగువ ప్రాజెక్టుకు రూ.5,300 కోట్లు కేటాయించారు. సదరు నిధులు విడుదలైతే కృష్ణ ఎగువ ప్రాజెక్టుకు మోక్షం లభిస్తుంది.


బెళగావి జిల్లాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

వరదపీడిత ప్రాంతాల్లో సీఎం పర్యటన

- పునరావాస కేంద్రంలో బాధితులకు పరామర్శ
- ఇల్లు, రూ.1.20 లక్షల పరిహారం ఇస్తామని ప్రకటన

బెంగళూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): బెళగావి జిల్లాలోని వివిధ వరద పీడిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి సిద్దరామయ్య సోమవారం పర్యటించారు. బెళగావి, చిక్కోడి ప్రాంతాల్లోని బాధితులను పరామర్శించి ఓదార్చారు. ఇల్లు, పంటలు కోల్పోయినవారిని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇల్లు పూర్తిగా కోల్పోయిన బాధితులకు రూ.1.20 లక్షల పరిహారంతోపాటు ఇంటిని నిర్మిస్తామని భరోసా ఇచ్చారు. బెళగావి ప్రాంతంలో 42 రోజులుగా నిరంతరం వర్షం కురుస్తోందన్నారు. వచ్చేవారం మరింత ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మరిన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. గోకాక్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి సేద తీరుతున్న వారితో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంగా చిక్కోడి పరిధిలోని నాగరమున్నోళ్లి పరిధిలో క్రాంతివీర సంగొళ్ళిరాయణ్ణ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రజాపనులశాఖ మంత్రి సతీశ్ జార్కిహోళి, స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి లక్ష్మీహెబ్బాళ్కర్, ఎమ్మెల్యే రాజు కాగె అధికారులు పాల్గొన్నారు.


పునరావాస కేంద్రంలో సమస్యలు ఆలకిస్తున్న సీఎం సిద్ధరామయ్య


పాదయాత్రలో బీజేపీ, జేడీఎస్ నాయకులు

పాదయాత్రతో ప్రభుత్వానికి ముచ్చెమటలు

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర
- గుండెపోటుతో కార్యకర్త మృతి

బెంగళూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ముడా అక్రమాలను నిరసిస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్‌తో మూడోరోజు చలో మైసూరు పాదయాత్ర కొనసాగింది. కెంగల్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి శూన్యమని, లూటీలే ఈ ప్రభుత్వానికి ప్రధానం అన్నారు. కేరళ రాష్ట్రం వయనాడ్‌లో వంద ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి ప్రకటించడం సంతోషకరమన్నారు. కానీ ఆయనకు శక్తినిచ్చిన మైసూరులో వేలాదిమంది పేదలు ఇంటి స్థలాల కోసం దరఖాస్తులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వారిపట్ల ఎందుకు మీకు దయలేదని ప్రశ్నించారు. మీ కుటుంబీకులకోసం ముడాలో అక్రమాలకు పాల్పడడం సరైనదేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను తామెందుకు బెదిరిస్తామని, వారికి 136 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ అస్థిరత గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించారని, అవినీతిలో కూరుకుపోయి ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. పాదయాత్ర సందర్భంగా పార్టీ కార్యకర్త గౌరమ్మ మృతి చెందగా విజయేంద్రతోపాటు పలువురు నాయకులు సంతాపం తెలిపారు. బెంగళూరు జయనగర విభాగం పార్టీ ఉపాధ్యక్షుడు శంకర్‌కు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో రామనగర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అతడిని కూడా విజయేంద్ర పరామర్శించారు. యడియూరప్ప, కేంద్రమంత్రి కుమారస్వామి, ప్రతిపక్షనేత అశోక్, నాయకులు చలవాది నారాయణస్వామి, నిఖిల్‌కుమార్, ఎమ్మెల్యే రవి సుబ్రహ్మణ్య, సునిల్‌కుమార్, అరవింద బెల్లద, సీకే రామస్వామి, భైరతి బసవరాజ్, ప్రభుచౌహాన్, మాజీ ఎమ్మెల్యే రేణుకాస్వామి పాల్గొన్నారు.

పాదయాత్రలో ప్రసంగిస్తున్న విజయేంద్ర


బీజేపీ - జేడీఎస్

సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మికుల ధర్నా


ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు

బెంగళూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను సాధించుకునే దిశగా భవన నిర్మాణ కార్మికులు సోమవారం నగరంలోని ఫ్రీడంపార్కులో ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన సాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకుడు డాక్టర్ సిద్దనగౌడ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం సుదీర్ఘంగా చేసిన పోరాటానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటైందన్నారు. ఇప్పటి వరకు సుమారు రూ.14వేల కోట్లు పన్నుల రూపంలో జమ అయిందని, గత బీజేపీ ప్రభుత్వంలో రూ.6వేల కోట్లు ఖర్చు చేశారని, ఇందులోనూ కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయని అప్పట్లో కాంగ్రెస్ ఆరోపించిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నా అక్రమాల ఆరోపణలపై దర్యాప్తు చేయలేదన్నారు. వీరు కూడా గత ప్రభుత్వాల తరహాలో విలాసవంతమైన కార్లు కొనుగోలు, ఇతరత్రా వాటికి టెండర్లు ఆహ్వానించారన్నారు. భవన నిర్మాణ కార్మిక పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించలేదన్నారు. 60 సంవత్సరాలు దాటినవారికి పింఛన్ మంజూరు అర్జీలుపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. టెండర్లు ఆపాలని హైకోర్టు సూచించినా పాటించలేదని ఆరోపించారు. నిరసన అనంతరం బోర్డు సీఈఓ భారతికి డిమాండ్లతో కూడిన వినతులను అందజేశారు. నిరసనలో ఏఐటీయూసీ నాయకులు ఉమేశ్, గిరీశ్, ఐఎన్‌టీయూసీ నాయకులు శ్యామణ్ణరెడ్డి, షణ్ముగం, ఏఐసీసీటీయూ నాయకులు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న డాక్టర్ సిద్దనగౌడ

నా ఆస్తులు వెల్లడిస్తా

- కుమారస్వామి సోదరుడి ఆస్తులు చెప్పాలి
- పాదయాత్రలకు బెదిరేవాడిని కాదు
- మద్దూరు సభలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్


బైక్ ర్యాలీలో డీసీఎం తదితరులు

బెంగళూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): 'నా ఆస్తులు బహిరంగం చేస్తా... కుమారస్వామి సోదరుడు బాలకృష్ణ గౌడ ఆస్తులు చెప్పాలి' అని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సవాల్ విసిరారు. సోమవారం మద్దూరులో కాంగ్రెస్ ప్రజాందోళన సభలో ఆయన మాట్లాడారు. కేంద్రమంత్రి కుమారస్వామి తనను ప్రశ్నిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించేహక్కు అందరికీ ఉందని అన్నారు. అంతకు ముందు ఆయన అన్న ఆస్తుల గురించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జేడీఎస్ - బీజేపీ అవినీతి అక్రమాలపై సమాధానం చెప్పాలని అన్నారు. విజయేంద్ర తనను అవినీతి పితామహ అంటూ సంబోధించారని, ఇంతకీ యడియూరప్ప జైలుకు ఎందుకు వెళ్లారో వివరించాలని డిమాండ్ చేశారు. మీ ఎమ్మెల్యేలు బసనగౌడ పాటిల్ యత్నాళ్, గూళిహట్టి శేఖర్ ప్రశ్నలకు సమాధానం చెబితే బాగుంటుందని హితవు పలికారు. ఇలాంటి పాదయాత్రలకు బెదిరేవాడిని కాదన్నారు. తాను ఆరాధించే అజ్జయ్య జోలికి రాకూడదన్నారు. అజ్జయ్యశక్తి తనకు తెలుసు అన్నారు. శివకుమార్ తల్లిదండ్రులకు పుట్టలేదని ఒకప్పుడు ఆరోపించిన కుమారస్వామి నేరుగా సాతనూరుకు వచ్చి క్షమాపణలు చెప్పారని గుర్తు చేశారు. సిద్దరామయ్యను తాకే శక్తి మీలో లేదన్నారు. జేడీఎస్, బీజేపీకి పేదల సంక్షేమం గురించి పట్టదన్నారు. అందుకే పాదయాత్రల పేరిట రాజకీయం చేస్తున్నారన్నారు. మీ పెన్‌డ్రైవ్ విషయంలో మేం జోక్యం చేసుకున్నామా..? అని ప్రశ్నించారు. 1985 నుంచి వారి కుటుంబంతో తనకు విభేదాలు ఉన్నాయన్నారు. కుమారస్వామి నోరు తెరిస్తే అబద్ధాలే అన్నారు. పెన్‌డ్రైవ్ దొరికినప్పుడు రేవణ్ణ వేరు, తాను వేరన్నారని, ఇప్పుడు మాత్రం తమ కుటుంబంపై ప్రీతంగౌడ దాడి చేశారని ఆరోపించారని అన్నారు. బ్రిటీష్‌వారే కాంగ్రెస్ పార్టీని కదిలించలేకపోయారని, మీరెంత అన్నారు. మంత్రులు హెచ్‌కే పాటిల్, రాజణ్ణ, దినేశ్‌గుండూరావు, చలువరాయస్వామి, సుధాకర్, శివానందపాటిల్‌తో పాటు ఢిల్లీ అధికార ప్రతినిధి టీబీ జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.



మద్దూరు సభలో ప్రసంగిస్తున్న డీసీఎం డీకే శివకుమార్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న నిమగాగి నావు సంస్థ సభ్యులు

బళ్లారి సిటీ, ఆగస్టు 5: పర్యావరణాన్ని కాపాడు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక నిమగాగి నావు సంస్థ సభ్యులు పేర్కొన్నారు. సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని సంగనకల్లు రహదారిలో ఉన్న వాజ్‌పేయి కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు వినయ్‌కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ఆయనతో పాటు సంస్థ కార్యదర్శి శివరాజ్, సభ్యులు కేదార్‌నాథ్, నంజీవ్, నాగరాజ్, శ్రీధర్‌రెడ్డి, మహబూబ్, ప్రహ్లాద రెడ్డి, షేక్‌సాబ్ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. వాటిని సంరక్షించాలని స్థానికులను కోరారు. కాలనీలో విశాలమైన రహదారులు, ఉద్యానవనాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి పెంచాలని కోరారు.

రక్తదానంతో ప్రాణదానం



రక్తదానం చేస్తున్న కార్మికులు తదితరులు

బళ్లారి సిటీ, ఆగస్టు 5: రక్తదానంతో మరొకరి ప్రాణాలు కాపాడవచ్చని వక్తలు పేర్కొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, విమ్స్ బళ్లారి బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం నగర సమీపంలోని హలకుంది గ్రామంలో స్వచ్ఛంద రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ 63పనుల ముఖ్య అధికారి అశ్వత్, రెడ్‌క్రాస్ బ్లడ్ డొనేషన్ సబ్‌కమిటీ చైర్మన్ బి దేవన్న మాట్లాడుతూ ... అన్నిదానాల కన్నా ప్రాణదానం ముఖ్యమన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి మరొకరి ప్రాణాలను కాపాడాలని తెలిపారు. ఈ సందర్బంలో ఎన్‌హెచ్ 63ప్రాజెక్టు కార్మికులు, వాహనదారులు, కార్యాలయ సిబ్బంది, ఎమ్మెల్యే అమిలినేని అభిమానులు కలిపి 150మందికి పైగా రక్తదానం చేశారు.

హోటల్లోకి దూసుకెళ్లిన లారీ


డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతోనే....



హోటల్లోకి దూసుకెళ్లి దెబ్బతిన్న లారీ

బళ్లారి రూరల్, ఆగస్టు 4: సండూరు తాలూకాలోని బండిహట్టి గ్రామం వద్ద సోమవారం ఓ మైనింగ్ లారీ రోడ్డు సమీపంలోని హోటల్‌లోకి దూసుకెళ్లింది. అయితే ఆ సమయంలో హోటల్‌లో వినియోగదారులెవరూ లేరని, సిబ్బంది కూడా ఆ సమయానికి దూరంగా ఉండడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్థులు తెలిపారు. బండి హట్టి గ్రామం వద్ద రోడ్డుపై వెళుతున్న సమయంలో ఉన్నట్టుండి డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో మైనింగ్ లారీ అదుపుతప్పి హోటల్లోకి దూసుకెళ్లిందని తెలిపారు. సంఘటన స్థలాన్ని తోరణగల్లు పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. లారీ ముందుభాగం పూర్తిగా దెబ్బతింది.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



యోగీశ్‌కుమార్(ఫైల్)

బళ్లారి రూరల్, ఆగస్టు 4: తాలూకాలోని సిడిగినమొళ గ్రామంలో సోమవారం యోగీశ్ కుమార్ అనే యువకుడు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. సిడిగినమొళ గ్రామానికి చెందిన చంద్రప్ప కుమారుడు యోగీశ్ కుమార్ (29) తమ వ్యవసాయ పొలంలో పంపుసెట్ ఆన్ చేయడానికి వెళ్లగా విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడికి కుప్పకూలిపోయాడని గ్రామస్థులు, కుటుంబసభ్యులు తెలిపారు. పక్కన పొలలంలో ఉన్న కూలీలు గమనించి అతడిని బళ్లారి విమ్స్‌కు తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు పీడీహళ్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మహిళా అభివృద్ధిపై అవగాహన కల్పించండి



సమీక్షా సమేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తదితరులు

- బాల్య వివాహాల నియంత్రణపై దృష్టి పెట్టండి
- ప్రగతి సమీక్షలో కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా సూచన

బళ్లారి సిటీ, ఆగస్టు 5: బాల్యవిహాల నిరోధం, గృహహింస, వరకట్నినిషేధం, మహిళా అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌కమార్ మిశ్రా అన్నారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో మరింత అవగాహన పెంచి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా శిశు అభివృద్ధి శాఖ, వివిధ పథకాలకు చెందిన అధికారులతో ఆయన అధ్యక్షతన సోమవారం నగరంలోని నూతన జిల్లా పాలనా భవనంలో సోమవారం జిల్లా స్థాయి ప్రగతి సమీక్షా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో బాల్యవివాహాలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు పోలీసుల సహకారంతో ఆపివేయాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాల్యవివాహాలు గుర్తించేందుకు బాలిక ఆధార్‌కార్డులోని పుట్టిన తేదీ బదులు పాఠశాల రికార్డు , జనన ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలించాలని. అలాగే పాఠశాలల్లో పోక్సో చట్టంపై అవగాహన కల్పించాల న్నారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం కింద విద్యార్థులను పోలీస్‌స్టేషన్, కోర్టుతో పాటు వివిధ విభాగాలకు తీసుకెళ్లి వాటి పనితీరును వివరించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సాధారణంగా పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పిస్తే, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై వారికి అవగాహన కలుగుతుందన్నారు. పిల్లలు పాఠశాలల్లో వేధింపులను ఎలా ఎదుర్కోవాలి? బ్యాడ్‌టచ్, గుడ్‌టచ్ అంటే ఏమిటి? ఒకరి నుంచి బ్యాడ్‌టచ్ నివారణకు ఏం చేయాలి? అనే అంశాలపై పిల్లలకు వివరించాలన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించి ప్రభుత్వ బాలల మందిరంలో చేర్పించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి పాఠశాలలకు షెడ్యూల్ ప్రకారం పోలీసు బీట్ ఏర్పాటు చేయాలన్నారు. జడ్పీ సీఈఓ రాహుల్ శరణప్ప మాట్లాడతూ.... పాఠశాల ఆవరణలో అసాంఘిక కార్యకలా పాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ... ఈ యేడాది ఏప్రిల్ నుంచి జూన్ నెల చివరి వరకు జిల్లాలో పోక్సో చట్టం కింద 13కేసులు నమోదయ్యాయని తెలిపారు. అవి విచారణలో ఉన్నాయన్నారు. అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న 55బాల్యవివాహాల్లో 53బాల్యవివాహాలను అడ్డుకున్నామని, రెండు జరిగాయన్నారు. ఆ రెండింటికి సంబంధించి ఇప్పటికే కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా లీగల్ సివిల్ కోర్టు న్యాయాధికారి రాజేశ్ హొసమనె, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి జలాలప్ప, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, వివిధ ఎన్‌జీఓలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీజేపీ కుట్ర



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

- మండిపడ్డ కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలు
- కులసంఘాలతో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నా

బళ్లారి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాని అస్థిరపరిచేందుకు బీజేపీ పన్నాగం పన్నుతోందని కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు మండిపడ్డారు. ముఖ్యమంత్రి సీఎం సిద్దరామయ్య దిగిపోవాలంటూ బీజేపీ నాయకులు చేస్తున్న ధర్నాలకు వ్యతిరేకిస్తూ బళ్లారిలో సోమవారం కాంగ్రెస్ ఎంపీ ఇ తుకారాం, బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, కంప్లి ఎమ్మెల్యే గణేష్, మేయర్ ముల్లంగి నందీష్‌బాబు నేతృత్వంలో వందలాది మంది కార్యాకార్యకర్తలు బీసీ కులసంఘాల నాయకులు ధర్నా చేపట్టారు. నగరంలోని రాయల్ సర్కిల్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపీ తుకారాం మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సిద్దరామయ్య సమర్థ పా లనను సహించలేని బీజేపీ కుత్సిత బుద్ధితో ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. వారి మాయలు ఫలించవన్నారు. ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం సిద్దరామయ్య కర్ణాటక ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారని దీన్ని సహించలేక కేంద్రప్రభుత్వం కుటిల రాజకీయం చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీనే గెలుస్తుందన్నారు. మేయర్ నందీష్‌బాబు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మంచి పనులు చేస్తోందని, సీఎం సిద్దరామయ్య సమర్థవంతమైన నాయకుడన్నారు. రాష్ట్ర ప్రజల ఈ అభిప్రాయం మేరకు ఆయన ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారని అన్నారు. ఎస్సీ నాయకుడు ముండ్రిగి నాగరాజు, ఎమ్మెల్యే గణేష్, తదితర కాంగ్రెస్ నాయకులు కలిసి పెద్ద ఎత్తున బీజేపీకి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏడీజీ జుబేదాకు వినతి పత్రం అందజేశారు.



ఏడీసీ జుబేదాకు వినతి పత్రం ఇస్తున్న ఎంపీ ,ఎమ్మెల్యేలు తదితరులు

చెరువులో ఇద్దరి మృతదేహాలు లభ్యం

ఒకరిది ఉత్తరఖండ్, మరొకరిది నేపాల్

తోరణగల్లు, ఆగస్టు 5: బళ్లారి జిల్లా తోరణగల్లు వద్ద జిందాల్ కంపెనీ సమీపంలో ఉన్న (విద్యానగర్ కాలనీ) చెరువులో పడి ఇద్దరు మృతి చెందారు. వారి మృతదేహాలు సోమవారం ఉదయం నీటిపై తేలుతూ కనిపించాయి. మృతులను ఉత్తరఖండ్ రాష్ట్రానికి చెందిన దీపక్ సింగ్ (28), నేపాల్‌కు చెందిన రాణా బహదూర్ (32)గా స్థానికులు గుర్తించారు. వారిఇద్దరు జిందాల్ కంపెనీ సమీపంలో ఉండే విద్యానగర్‌లో ఒక హోటల్‌లో వంట మనషులుగా పనిచేస్తున్నారు. ఆ ఇద్దరూ ఆదివారం నుంచి కనపించలేదని వారితో పాటు ఉండే వ్యక్తులు తోరణగల్లు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు గాలించగా సోమవారం ఉదయం ఇద్దరి శవాలు నీటిలో తేలాడుతూ కనిపించాయి. వారు ఈతకు వెళ్లి నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారా..? లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

సుప్రీం కోర్టు తీర్పుపై దళిత సంఘాల హర్షం



అంబేడ్కర్ విగ్రహం వద్ద హర్షం వ్యక్తం చేస్తున్న దళిత సంఘాల నాయకులు

పావగడ, ఆగస్టు 5 : సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇటీవల ఇచ్చిన తీర్పుపై పావగడలోని దళిత సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘం నాయకుడ ప్రొఫెసర్ కిష్టప్ప, ఎమ్మార్పీఎస్ తెలంగాణ నాయకుడు మందకృష్ణ మాదిగ ఫొటోలు ఉంచి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎస్ నాయకుడు సీకే తిప్పేస్వామి, దండోర నాయకులు హనుమంతరాయప్ప, నాగేష్, మల్లికార్జున, పెద్దన్న, వెంకటేశ్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కుట్రతోనే సీఎంపై ఆరోపణలు

- అహింద నాయకుల విమర్శ
- రాజభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరిక



దీక్ష చేపట్టిన అహింద నాయకులు

రాయచూరు, ఆగస్టు 5 : వెనకబడిన వర్గాలకు చెందిన ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యను రాజకీయంగా అపఖ్యాతి పాలు చేయాలనే మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నివేశన స్థలాల పంపిణీ వ్యవహారంపై ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని అహింద నాయకులు విమర్శించారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచి సిద్దరామయ్యను పదవి నుంచి తప్పించేందుకు చేసే ఎలాంటి కుయుక్తులనైన తాము తిప్పి కొడుతామని హెచ్చరించారు. సిద్ధరామయ్యపై దుష్ప్రచారాన్ని ఆపకపోతే రాజ్‌భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రతిపక్షాల ప్రచారాన్ని వ్యతిరేకిస్తూ వారు అహింద నాయకులు సోమవారం నగరంలోని టిప్పుసుల్తాన్ గార్డెన్ వద్ద దీక్షకు దిగారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సహితం రాష్ట్రంలోని బీజేపీ, జేడీఎస్ నాయకులకు మద్దతునిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రయత్నాలను ఆపకపోతే రాష్ట్రంలోని వెనకబడిన వర్గాలన్ని ఏకమై రాజభవన్‌ను ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. దీక్ష అనంతరం జిల్లా అధికారి ద్వారా రాష్ట్ర గవర్నర్‌కు వినతి పత్రం అందజేశారు.

తుంగభద్ర జలాశయానికి తగ్గిన ఇన్‌ఫ్లో

బొమ్మనహాళ్, ఆగస్టు 5: తుంగభద్ర జలాశయానికి సోమవా రం ఇన్‌ఫ్లో తగ్గింది. సా యంత్రానికి 100.410 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. ఆదివారం 1,32,202 క్యూసెక్కులున్న ఇన్‌ఫ్లో సోమవారం సాయంత్రానికి 82,780 క్యూసెక్కులకు తగ్గింది. దీంతో 12 క్రస్ట్‌గేట్లు రెండు అడుగులు ఎత్తి ఈవీజీ, కాలువలకు మొత్తంగా 50,156 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. హెచ్చెల్సీ ఆంధ్రా సరిహద్దులోని 105 కి.మీ. వద్ద 1360 క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది. .

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

దినోత్సవాల కమిటీ సమావేశంలో తహసీల్దార్



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ విశ్వనాథ్

సిరుగప్ప, ఆగస్టు 4: స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఈ నెల 15న ఘనంగా నిర్వహించాలని దినోత్సవాల కమిటీ నిర్ణయం తీసుకుంది. సిరుగుప్ప పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ విశ్వనాథ్ అధ్యక్షతన దినోత్సవాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీ ల్దార్ మాట్లాడుతూ... ఈ ఏడాది ఎంతో వైభవంగా స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశా మైదానంలో ఉదయం 9గంటలకు హాజరుకావాలని తెలిపారు. అలాగే ఆయన అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, సంఘ సంస్థల ప్రతినిధుల సలహాలను స్వీకరించారు. ఈసందర్భంగా తాలూకా పంచాయితీ ఈఓ పవన్‌కుమార్, విద్యశాఖాధికారి గురప్ప, సంఘసంస్థల పదాధికారులు పాల్గొన్నారు.

బలిజ సంఘం హొసపేట కమిటీ ఎంపిక



సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ అధ్యక్షుడు పెద్ద హనుమంతప్ప

బళ్లారి సిటీ, ఆగస్టు 5: బలిజ సంఘానికి హొస్పేట కమిటీ పదాధికారులను సోమవారం ఎన్నుకున్నట్లు ప్రధాన కార్యదర్శి రాజేంద్ర తెలిపారు. అధ్యక్షుడిగా పెద్ద హనుమంతప్పను, ప్రధాన కార్యదర్శిగా తనను ఎన్నుకున్నట్లు ఆయన సోమవారం విలేరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షుడు పెద్ద హనుమంతప్ప మాట్లాడుతూ సంఘంలోని పదాధికారులు, సభ్యులందరినీ కలుపుకుని సంఘాన్ని ముందుకు నడిపిస్తానన్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా సాంబశివరావు, యోగానంద, లక్ష్మీ నారాయణ, వర్కింగ్ కమిటీ సభ్యుడు రాజు, కోశాధికారి పాండురంగ, బోర్డు డైరెక్టర్లుగా శ్రీనివాస్, దుర్గాప్రసాద్, వీరన్న, మంజునాథ్, కోదండపాణి, వేణుగోపాల్, శివకుమార్, గణేశ్‌నాయుడు, రామకృష్ణ, గాజుల రాము, రఘు, వినాయక టైలర్, సుమిత్రమ్మ, రోజామణి ఎన్నికయ్యారు.

వెంటనే ఉపకార వేతనాలు విడుదల చేయాలి

- ఏఐడీఎస్ఓ జిల్లా అధ్యక్షుడు హయ్యాళప్ప డిమాండ్



ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థులు

రాయచూరు, ఆగస్టు 5 : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలను తక్షణం విడుదల చేయాలని ఏఐడీఎస్ఓ జిల్లా అధ్యక్షుడు హయ్యాళప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో ఉపకార వేతనాలపై పెద్ద ఎత్తున కోత విధంచడాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ మేరకు సోమవారం ఏఐడీఎస్ఓ ఆధ్వర్యంలో విద్యార్థులు నగరంలోని టిప్పుసుల్తాన్ గార్డెన్‌లో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా హయ్యాళప్ప మాట్లాడుతూ... కార్మిక కుటుంబాలకు ఇచ్చే శిష్య వేతనంలో కూడా ప్రభుత్వం కోత విధంచడం దుర్మార్గమన్నారు. దీంతో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం తలెత్తిందన్నారు. ఉపకార వేతనాలను నెలలు తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడిందన్నారు.గత విద్యా సంవత్సరంలో దరఖాస్తు చేసిన వారికి కూడా ఇప్పటి వరకు డబ్బులు అందలేదన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి నిలిపివేసిన ఉపకార వేతనాలను విడుదల చేయాలని కోత విధించిన శిష్య వేతనాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.


కొండల్ని పిండి చేస్తున్నా పట్టించుకోరా?

రైతు సంఘం తుమకూరు జిల్లా అధ్యక్షుడు పూజారప్ప



ఎక్స్‌కవేటర్‌తో కొండను తవ్వుతున్న దృశ్యం

పావగడ, ఆగస్టు 5 : ప్రకృతి సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నప్పటికీ.... కొండల్ని కొల్లగొడుతున్న వారిపై ప్రభుత్వ అధికారులు నోరు మెదపడంలేదని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పూజారప్ప మండిపడ్డారు. ఇది కంచె చేనుమేసిన చందంగా ఉందన్నారు. పట్టణ సమీపంలో ఉన్న కనుమపల్లి సర్వేనంబరు 114లో 37ఎకరాల కొండను రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, కాంట్రాక్టర్లు అక్రమంగా కబ్జాచేసి ప్రకృతి సహజ సిద్ధంగా ఉన్న కొండను రాత్రింపగళ్లు ఎక్స్‌కవేటర్‌తో తవ్వుతున్నారు. మట్టిని టిప్పర్లతో లేఅవుట్లకు తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వానికి అవసరమైతే పట్టాభూములు కొనుగోలుచేసి ఐటీఐలు, లేఅవుట్‌లు నిర్మించాలని ప్రకృతి సంపదను నాశనం చేసే హక్కు ఏ ఒక్కరికీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా గుండ్లహళ్లి, పెండ్లిజీవి, నాగలమడక గ్రామాల్లో చెరువుల్లో నుంచి కూడా అక్రమంగా మట్టి తరలిస్తున్నారన్నారు. దీంతో ఆ గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందని దీనిని వెంటనే అరికట్టాలని తహసీల్దార్ వరదరాజులుకు సోమవారం వినతిపత్రం అందించారు.



తహసీల్దార్ వరదరాజులుకు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

పోక్సో కేసులో ఐదేళ్ల జైలు శిక్ష

అనంతపురం క్రైం, ఆగస్టు 5: పోక్సో కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ అనంతపురం పోక్సో కోర్టు న్యాయాధి కారి రాజ్యలక్ష్మి సోమవారం తీర్పునిచ్చారు. పెద్దవడుగూరు మండలం గుత్తి అనంతపురం గ్రామానికి చెందిన తపిల రామాంజినేయులు 2020 మే 8న అదే మండలంలోని మరో గ్రామంలో నేరానికి పాల్పడ్డాడు. ఓ ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికపై అత్యాచారానికి యత్నించాడు. బ్లేడు, కత్తిపీటతో ఆ బాలిక గొంతు కోశాడు. అప్పటి పెద్దవడుగూరు ఏఎస్ఐ నారాయణ నాయక్ కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ రవిశంకర్‌రెడ్డి చార్జిషీట్ దాఖలు చేశారు. శిక్ష పడేలా చేసిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

హోసూరు జోన్

ప్రజా సమస్యలపై స్పందించాలి

గ్రీవెన్స్‌డేలో అధికారులకు కలెక్టర్ ఆదేశం



గ్రీవెన్స్‌డేలో వినతి పత్రాలను స్వీకరిస్తున్న కలెక్టర్ కేఎం సరయు

హోసూరు (కృష్ణగిరి), ఆగస్టు 5: స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ కేఎం సరయు నేతృత్వంల్లో పీపుల్స్ గ్రీవెన్స్ రిడ్రెసల్ డే నిర్వహించారు. ప్రజల నుంచి 270 వినతిపత్రాలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల వివిధ సమస్యల పరిష్కారానిఇచ్చిన అర్జీలపై ఆయా శాఖల అధికారులు స్పందించాలన్నారు. తక్షణ చర్యలు తీసుకొని, అర్జీదారుడికి తగిన వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం సైన్యంలో అవిల్దర్‌గా పనిచేస్తూ మరణించిన కృష్ణగిరి జిల్లా హిసార్ ప్రాంతంలో హిసార్ బర్గూరు యూనియన్‌లోని బాలేపల్లికి చెందిన రాజేంద్రన్ భార్య జ్యోతికి రూ. 50 లక్షల చెక్కును అందించారు. అలాగే దివ్యాంగుల సంక్షేమ శాఖ తరపున ఇద్దరు దివ్యాంగులకు రూ.28,349 విలువైన వినికిడి యంత్రాలు, బ్రైలీ లిపిని అందించారు. తర్వాత 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీల్లో అగ్రస్థానంలో నిలిచి పెరియపన మూడ్లు ఏతఎస్ మెట్రిక్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్న మధుమితను అభినందించారు. విద్యార్థిని జిల్లా సెకండరీ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతోంది. ఈ సమావేశంల్లో జిల్లా రెవెన్యూ అధికారి సాధనకురశ్, స్పెషల్ అసిస్టెంట్ కలెక్టర్ పన్నీర్ సెల్వం, కృష్ణగిరి దేవదాయ శాఖ కమిషనర్ సి బాబు, జిల్లా ఆది ద్రావిడర్ సంక్షేమ అధికారి రమేశ్ కుమార్, జిల్లా కలెక్టర్ ఇంటర్వ్యూ అసిస్టెంట్లు భూమి ఎస్ సుందరరాజ్, రామజయం జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి పద్మలత, సహాయ సంచాలకులు మహదేవన్, వికలాంగుల సంక్షేమ అధికారి మురుగేశన్, అన్ని శాఖల ప్రధాన అధికారులు పాల్గొన్నారు.

ఐటీఐ స్పాట్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోండి

హోసూరు(కృష్ణగిరి) ఆగస్టు 5: హోసూరులోని ప్రభుత్వ వృత్తి శిక్షణా కేంద్రంలో 2024-25 సంవత్సరానికి సంబంధించి నేరుగా ప్రవేశానికి ఈ నెల 16వ తేదీ వరకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కేఎం సరయూ ఓ ప్రకటనలో తెలిపారు. హోసూరు, డెంకణీకోట ప్రభుత్వ వృత్తి విద్యా శిక్షణ కేంద్రాల్లో స్పాట్ అడ్మిషన్‌లు జరుగుతున్నందున కన్సల్టేషన్‌లో సీటు రాని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ కాలంలో ప్రభుత్వం అందించే ఉచిత ప్రయోజనాలు పొందవచ్చన్నారు. సంవత్సరం , రెండు సంవత్సరాల శిక్షణల్లో ప్రవేశానికి పదో తరగతి పాసై ఉండాలన్నారు. పురుషులకు 40 ఏళ్లకు వయోపరిమితి అని, మహిళలకు వయోపరిమితి లేదన్నారు. మరిన్ని వివరా లకు హోసూరు ప్రభుత్వ వృత్తి శిక్షణా సంస్థ ఫోన్ నంబర్లు 04344-262457, 8098663711, డెంకణీకోట ఫోన్ నెంబర్లు 9442525608, 9444215926ను సంప్రదించవచ్చని తెలిపారు.

భూమిని అప్పగించాలని ధర్నా

హోసూరు, ఆగస్టు 5: అంచట్టి తాలూకా పక్కనే ఉన్న తగట్టి గ్రామంలో ఎస్సీ వర్గానికి చెందిన చెందిన నీలిసీతన్ (65)కు 1.84 సెంట్ల పంచమి భూమి ఉంది. ఆ భూమిని తనకు పునరుద్ధరిం చాలని కోర్టు ఆదేశించినా అధికారులు చర్యలు తీసుకోలేదని ఆ కుటుంబీకులు హోసూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆ భూమిని ప్రస్తుతం వెనుకబడిన వర్గాలకు చెందిన వారు అనుభవిస్తున్నారని అన్నారు. పంచమి భూమిని పట్టా యజమాని నీలి చిట్టాకు పునరుద్ధరించాలని మద్రాసు హైకోర్టు ఆదేశించినట్లు సమాచారం. ఫిబ్రవరి నుంచి బాధితుడు కృష్ణగిరి జిల్లా కలెక్టర్, హోసూరు సబ్ కలెక్టర్‌లను కలిసి పలుమార్లు వినతులు ఇచ్చినా చర్యలకు సిద్ధం కాకపోవడంతో న్యాయం చేయాలని కోరుతూ హోసూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట కుటుంబంతో ఆకస్మికంగా ధర్నాకు దిగారు. హోసూరు నగర పోలీసులు జోక్యం చేసుకుని నచ్చచెప్పడంతో ధర్నా విరమించారు.



సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బాధిత కుటుంబికులు

ఫౌంటెన్ కాదిది..!

పైపు పగిలి తాగునీటి వృథా



పైప్‌లైన్ నుంచి ఎగజిమ్ముతున్న నీరు

హోసూరు, ఆగస్టు 5: హోసూరు నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలోని హొగేనెకల్ ఉమ్మడి తాగునీటి పైపు లైన్ పగిలి నీరు ఎగజిమ్ముతోంది. పక్కనే ఉన్న బాగలూరు రోడ్డుపై వృథాగా ప్రవహిస్తోంది. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయలో పైపు పగిలి 100 అడుగుల మేర ఎత్తులో విరమ్ముతూ బాగలూరు రహదారిపై నీటి ప్రవాహం నదిని తలపించింది. హోసూరు ప్రాంతంలో తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతూ లక్షల లీటర్ల తాగునీరు వృథా అవుతోందని స్థానికులు అంటున్నారు. పైపులైన్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాలమ్...

కొత్తపల్లి జయశంకర్ (జయంతి)



తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ 1934 ఆగస్టు 6న హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ శివారులోని అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఆంగ్ల భాషల్లో పట్టు కల్గినవారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ వరకు ఉన్నత హోదాలలో కొనసాగారు. నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్-ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలోనూ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కే చంద్ర శేఖరరావుకు సలహాదారుడిగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్య కతపై పలు పుస్తకాలు రచించారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పా టుకు ముందే 2011 జూన్ 21న కన్నుమూశారు. ప్రొఫె సర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూని వర్సిటీ (పీజేటీఎస్ఏయూ)గా ఆయన గౌరవార్థం పేరు పెట్టడం విశేషం.

సుష్మాస్వరాజ్ (వర్ధంతి)



భారతీయ జనతా పార్టీలో ప్రముఖ మహిళా నాయకురాలిగా గుర్తింపు పొందిన సుష్మాస్వరాజ్ 1952 ఫిబ్రవరి 14న హర్యానా రాష్ట్రం అంబాలా ప్రాంతంలో జన్మించారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా వివిధ హోదాలలో కొనసాగారు. విద్యా ర్థి సంఘం నాయకురాలిగా చురుగ్గా ఉంటూ రాజ కీయాల్లో రాణించారు. ప్రధాని వాజ్‌పేయి మంత్రి వర్గంలోనూ, నరేంద్రమోదీ కేబినెట్‌లోనూ కొనసాగారు. 2019 ఆగస్టు 6న కన్నుమూశారు. 2020లో మరణా నంతర 'పద్మ విభూషణ్' పురస్కారం ప్రకటించారు.

లేపాక్షి ఆలయ కమిటీ ఎన్నికపై ఆసక్తి

లేపాక్షి, ఆగస్టు 5 : లేపాక్షి దుర్గా వీరభద్రస్వామి ఆలయ కమిటీ ఎన్నికలపైనే అందరికీ ఆసక్తి నెలకొంది. గత వైసీపీ ప్రభుత్వంలో హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ దీపిక ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. ఏగుడురు డైరెక్టర్లు, ఓ చైర్మన్‌గా వైసీపీ నాయకులను ఎన్నుకున్నారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించడంతో టీడీపీలో ఎంతో కాలంగా కష్టపడి నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న నేతలు చైర్మన్ పదవిపై ఆశలు పెంచుకున్నారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆయన నిర్ణయించిన వారికే పదవి కట్టబెట్టాలని నేతలు భావిస్తున్నారు. గతంలో వైసీపీ కమిటీ సభ్యులు ఆలయంలో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలలో నిర్లక్ష్యం వహించారు. భక్తులకు కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు కూడా నిర్మించలేకపోయారని స్థానికులు వాపోతున్నారు. కొత్త కమిటీ సభ్యులైనా ఆలయ అభివృద్ధిపై దృష్టిసారించాలని భక్తులు కోరుతున్నారు.

డిగ్రీ కళాశాలకు బి ప్లస్ గ్రేడ్

పెనుకొండ, ఆగస్టు 5 : స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలను నాక్ బీప్లస్ గ్రేడ్ ప్రకటించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కేశవరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23, 24తేదీల్లో నేషనల్ అసిస్మెంట్ అండ్ అక్రిడియేషన్ కమిటీ కళాశాలను సందర్శించి మౌలిక నదుపాయాలు అకాడమీకి సంబంధించిన 40రికార్డులను చూసి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ అధ్యాపకుల అభిప్రాయాలను తీసుకున్నారన్నారు. కార్పొరేట్ స్థాయిలో ఉన్న కళాశాలను చూసి కళాశాలకు బీప్లస్ గ్రేడ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు ఆనందంతో స్వీట్లు పంచుకున్నారు. బీ గ్రేడ్‌తో యూజీసీ ద్వారా నిధులు రావడానికి ఆస్కారం ఉందని, గతంలో ఐదేళ్ల క్రితం సీ గ్రేడ్ 1.89పాయింట్లు ఉన్న కళాశాల నేడు అన్ని హంగులతో అధ్యాపకుల సహకారంతో 2.74పాయింట్‌లతో బీగ్రేడ్ సాధించడం హర్షణీయమన్నారు. కోఆర్డినేటర్ యశోదదేవి, వైస్ ప్రిన్సిపాల్ జయప్ప, అధ్యాపకులు హరీష్‌బాబు, శ్రీదేవి, ప్రతాప్, రామన్న, హరిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా

హిందూపురం అర్బన్, ఆగస్టు 5: ప్రభుత్వ హాస్టళ్లలో సమస్యలను నిరసిస్తూ మంగళవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక సప్తగిరి కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల హాస్టళ్లలో సమస్యలు పెరిగినా పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. ఏళ్ల తరబడి పాత భవనాల్లోనే విద్యార్థులు ఉంటున్నారని, అవి ఎప్పుడు కూలుతాయో తెలియదన్నారు. పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు కాస్మొటిక్స్ సబ్బులు, మెస్ చార్జీలు విడుదల చేయాలన్నారు. అద్దె భవనాల్లో ఉన్న హాస్టళ్లను సొంత భవనాల్లోకి మార్చాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు దేవరాజు, నాయకులు మహేష్, నాగేంద్ర, వరుణ్, భార్గవ్ ఆదర్శ్, రాజేష్, వినయ్, రాకేష్, శివ ఉన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

పెనుకొండ టౌన్, ఆగస్టు 5 : గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారి విషయంలో నగర పంచాయతీ, అధికారులపై తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ హెచ్చరించారు. ఆదివారం కొండాపురం, మంగాపురం, కోనాపురం వెళ్లే రహదారికి పాత రోడ్డును యథావిధిగా కొనసాగించాలని రాస్తారోకో నిర్వహించిన సంగతి తెలిసిందే. రహదారి వివాదంపై సోమవారం స్థానిక కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ పాత రోడ్డు పునరావృతం చేయాలని అందుకు సంబంధించి భూ యజమాని సుధాకర్‌రెడ్డికి నోటీసులు అందించామన్నారు. ఆ రోడ్డుకు సంబంధించిన భూమి ప్రభుత్వ భూమి కాదని అది తమ సొంత ల్యాండ్‌అని ఎక్కడా ప్రభుత్వ భూమి దురాక్రమణ చేయలేదన్నారు. పట్టాల్యాండ్ కావడంతోనే ఆ రహదారి విషయంపై అడ్డు చెప్పలేదన్నారు. అయితే ఈ గ్రామాలకు వెళ్లే రహదారి మరోచోట ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఎలాంటి వివాదాలకు తావు లేదన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణే ఆయుధం

పెనుకొండ, ఆగస్టు 5 : విద్యార్థులకు క్రమశిక్షణే ఆయుధమని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు రాధాకృష్ణరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యక్తిత్వ వికాస నిపుణుడు రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడి దరి చేరనీయకుండా ప్రశాంతంగా చదువకుంటు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు.

బదిలీలకు అవకాశమివ్వండి

» ఉపాధ్యాయ సంఘం డిమాండ్



బీఈఓ వెంకటేశప్పకు వినతిపత్రం అందజేత

బాగేపల్లి, ఆగస్టు 5: బదిలీలకు అడ్డుగా ఉన్న కేడర్ అండ్ రిక్రూట్‌మెంట్ రూల్స్ 2017ను మార్పు చేయాలని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బీఈఓ వెంకటేశప్ప, తహసీల్దార్ మనీషా మహేశ్‌పత్రికి సోమవారం వినతిపత్రం అంద జేశారు. సంఘం తాలూకా అధ్యక్షుడు వి వెంకటరమణ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 12న బెంగళూరు ఫ్రీడంపార్కులో భారీ నిరసన చేపట్టదలిచినట్టు తెలిపారు. ఇప్పటికే దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని తాలూకాలలో నిరసన కొనసాగుతోందన్నారు. బెంగళూరు నిరసనకు అన్ని జిల్లాలనుంచి లక్షమందికిపైగా ఉపాధ్యాయులు పాల్గొంటారన్నారు. ఈనెల 7న డిమాండ్ల పరిష్కారానికై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు, జిల్లా అధికారులు, జడ్పీ సీఈఓ, డీడీపీఐలకు సమాచారం ఇస్తామని అనంతరం 12న బెంగళూరులో నిరసన ఉంటుం దన్నారు. కార్యదర్శి వెంకటరాయప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల స్థితి డోలాయమానంలో ఉందని, రాష్ట్రంలో సుమారు 80వేలమంది పిఎస్‌టి ఉపాధ్యాయులు బిఎ, బిఎస్‌సి, బిఇడి, ఎంఎ, ఎంఎస్‌సి, ఎంఇడి, ఎంఫిల్, పీహెచ్‌డిలు పొందా రని వీరికి పదోన్నతులు కల్పించడానికి బదులు రివర్షన్స్ ఇచ్చారన్నారు. అందుకే ఉపాధ్యా యుల ఐక్యత చాటేలా ఈనెల 12నుంచి పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రంగారెడ్డి, అంజనప్ప, ప్రభావతి, ధర్మపుత్రి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మురికివాడల్లో కంటి పరీక్షల కోసం అల్కాన్ సేవలు



కార్యక్రమంలో ఇరుసంస్థల ప్రముఖులు

బెంగళూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు నగర పరిధిలో మురికివాడల ప్రదేశాల్లో కంటి వైద్య పరీ క్షలు నిర్వహించేందుకు అనుకూలంగా అల్కాన్ సంస్థ ఉచితం గా సంచారవాహనాన్ని సమకూర్చింది. సైట్ సేవర్ సర్వీ సెస్ ఇండియా సంస్థకు మొబైల్‌వ్యాన్‌ను కానుకగా ఇచ్చిం ది. అల్కాన్ ఇండియా సీఎస్ఆర్‌లో భాగంగా మురికివాడల్లో నివసించే 7వేలమందికి నాణ్యమైన కంటి వైద్య సేవలు సమకూర్చాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. బెంగళూరు డయాబెటిక్ ఐ హాస్పిటల్‌లో జరిగిన కార్యక్రమలో ప్రభుత్వ నేత్రశాస్త్ర విభాగం డిప్యూటీ డైరెక్టర్ రజనీ, జాయింట్ డైరెక్టర్ శ్యాంసుందర్, బీబీఎంపీ వైద్యాధికారి డాక్టర్ గిరీశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ వాహనం దక్షిణ పరిధిలోని హెచ్ఎస్ఆర్ లే అవుట్, మడివాళ, కోరమంగల, జయ నగర, బెంగళూరు ఉత్తర పరిధిలోని అమృతహళ్ళి, యల హంక, హెబ్బాళ, తూర్పు పరిధిలో దొమ్మసంద్ర, ఆవల హళ్ళి, పశ్చిమ పరిధి లో చంద్రా లే అవుట్, కెంగేరి, మహాలక్ష్మి లే అవుట్ ప్రాంతా లలో సేవలందించ నుందని అల్కాన్ ఇండియా కంట్రీ హెడ్ అమరవ్యాస్ వెల్ల డించారు. సైట్ సేవర్ ఇండియాతో కలసి పనిచేయడం సంతోషమన్నారు. సైట్ సేవర్ ఇండియా సీఈఓ ఆర్ఎం మహంతి, శ్రద్ధ ఐకేర్ ట్రస్టు డాక్టర్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సామాజికవర్గం బలోపేతం కావాలి



రెడ్డిజన సంఘం ఆధ్వర్యంలో సమావేశం

బంగారపేట, ఆగస్టు 5: రాష్ట్రంలో రెడ్డి సామాజికవర్గం బలోపేతం కావాలని ప్రభుత్వ సౌలభ్యాలు సద్వినియోగం చేసుకోవాలని రెడ్డిజనసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకరరెడ్డి అభిప్రాయపడ్డారు. కామసముద్రం కెసిఆర్ కల్యాణమండపంలో ఏర్పాటైన సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఇతర సామాజికవర్గాల ఐక్యతా ప్రదర్శనలు సాగుతున్నాయని అయితే రెడ్డి సముదాయం ఇంకా వెనుకబాటులో ఉందన్నారు. బంగారపేట తాలూకాలో వేలాదిమంది రెడ్డి కులస్తులు ఉన్నారని అయితే ఐక్యత కొరవడిందన్నారు. ఇతర సామాజికవర్గాల సంక్షేమానికి పలు బోర్డులు ఉండగా కోట్లాదిరూపాయల గ్రాంటు కేటాయిస్తున్నారన్నారు. అయితే రెడ్డి సామాజికవర్గ సంక్షేమానికి ఎటువంటి బోర్డు లేదని ఇందుకు ఐక్యత లేకపోవడమే కారణమన్నారు. 1956లో ఓబీసీలో ఉండగా, ప్రస్తుతం రెడ్డి సామాజిక వర్గం 2సి లేదా 3ఎ కూడా పరిస్థితి అర్థం చేసుకోవాలని, రెడ్డి సామాజిక వర్గ పిల్లలకు స్కాలర్‌షిప్ కూడా లేదని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర సంఘం సంచాలకులు, డైరెక్టర్ మాలూరు రవీంద్రరెడ్డి, సముదాయ తాలూకా అధ్యక్షుడు తిప్పారెడ్డి, సముదాయ ప్రముఖులు చంద్రారెడ్డి, తాలూకా అధ్యక్షుడు తిప్పారెడ్డి, మాలూరు అధ్యక్షుడు రామస్వామిరెడ్డి, రిటైర్డు టీచర్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

110 మంది ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు పంపిణీ



దాతలతో విద్యార్థుల బృందం

బెంగళూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): సంతోష్‌కుమార్ రావ్ చారిటబుల్ ట్రస్టు (ఎస్‌కేఆర్‌సిటి) 110 మంది ప్రతిభావంత విద్యార్థులకు కళాశాల చదువుల కోసం ప్రోత్సాహకాలన పంపిణీ చేసింది. ప్రతి విద్యార్థికి 10వేల రూపాయల చొప్పున అందించారు. ఆదివారం అక్షయనగర్ సుబ్రమణ్య ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ యూ ప్రభాకర్‌రావ్, ఆయన భార్య సునందరావ్‌ల పర్యవేక్షణలో ప్రోత్సాహకాల అందచేశారు. విద్యార్థులతోపాటు వారి తల్లి దండ్రులు పాల్గొన్న కార్యక్రమంలో ప్రభాకర్‌రావ్ మాట్లాడుతూ నా కుమారుడు సంతోష్‌కుమార్ జ్ఞాపకార్థం ఏటా విద్యార్థులను ప్రోత్సహించే ప్రక్రియ కొనసాగిస్తున్నామన్నారు. మాకు కొంతమంది దాతల సహకారం ఉందన్నారు. ఇప్పటివరకు సుమారు 600మందికిపైగా విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించామన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ చదివే విద్యార్థులకు ఎక్కువమొత్తంలో సాయం చేస్తామన్నారు.

సిరిగెరె, సాణెహళ్లి స్వామిజీలు పీఠం వీడాలి

బెంగళూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): సిరిగెరె తరళబాళు బ్రహ్మన్మఠ మఠాధిపతి డాక్టర్ శివమూర్తి శివాచార్య స్వామిజీ, సాణెహళ్ళి మఠాధిపతి డాక్టర్ పండితారాధ్య స్వామిజీలు వెంటనే పీఠాలను వీడి ఉత్తరాధికారులను ప్రకటించాలని సాదర లింగాయత సమాజ కూటమి డిమాండ్ చేసింది. సిద్ధగంగ మఠాధిపతి డాక్టర్ శివకుమారస్వామిజీ మూల నిబంధనలను యథావిధిగా అమలు చేయాలని తీర్మానించారు. ఆదివారం దావణగెరెలో అఖిలభారత వీరశైవలింగా యత మహాసభ జాతీయ అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్యామ నూరు శివ శంకరప్ప అధ్యక్షతన సమావేశం జరిగింది. మాజీ మంత్రి రవీంద్రనాథ్, బీసీ పాటిల్, ఎమ్మెల్యే రుద్ర గౌడ, ఆనగోడు నంజుండప్ప, హనబేరు రాజణ్ణ తదితరులు పాల్గొన్నారు. ఒకప్పుడు శివమూర్తి స్వామిజీ పీఠం వీడతా నంటే భక్తులు అడ్డుకున్నారని, కానీ కాలం మారిందన్నారు. 30 ఏళ్లక్రితం చేసుకున్న ఒప్పందం ఇప్పుడిప్పుడే బయ టపడిందన్నారు. సమాజానికి చెందినవారు 10 పైసల నుంచి కోట్ల రూపాయలతో నిర్మించిన మఠమని ప్రస్తుతం 300-400 కోట్ల రూపాయల కానుకలు ఉన్నాయని, ఏక వ్యక్తి డీడ్ ఎవరూ ఒప్పరన్నారు. 18న బెంగళూరులో సభ జరిపి ఏకవ్యక్తి డీడ్‌ను రద్దు చేస్తామన్నారు. ఒకప్పుడు సంస్థ పాఠశాల, కళాశాలలో ఇంజనీరింగ్ ఉండేదని ప్రస్తుతం మూసేసే పరిస్థితికి వచ్చిందన్నారు. పీఠం త్యాగం చేయాలని, లేనిపక్షంలో ఉత్తరాధికారిని నియమించాలని డిమాండ్ చేశారు.

వయనాడ్ బాధితులకు డ్రైవర్ల సంఘం చేయూత



జిల్లా అధికారికి నిత్యావసరాలు అందజేత

దొమ్మసంద్ర, ఆగస్టు 5: కేరళరాష్ట్రం వయనాడ్ జిల్లా బాధితులకు స్థానిక కన్నడాంబె డ్రైవర్‌ల సంఘం ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందచేశారు. ఈమేరకు వయనాడ్ జిల్లా అధికారికి సంబంధిత వస్తువులు బాధితులకు చేరేలా కోరినట్టు సంఘం అధ్యక్షుడు యోగేశ్ జయరామ్, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ వెల్లడించారు. బిస్కట్, పాలు, బియ్యం, దుస్తులు, పంచెలు, చీరలు, టవల్, బెడ్‌షీట్‌లు, ఇతర పండ్లు ఇతరత్రా కూడిన వస్తువులను టెంపోలో వెళ్లి వయనాడ్‌లోని నిర్వాసిత కేంద్రంలో జిల్లా అధికారికి ఆదివారం అందచేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం పదాధికారులు వెంకటస్వామి, సెందిల్, భరత్, మహేశ్, శశికుమార్, అణ్ణామలై, ముబారక్ తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి వైపరీత్యాల వేళ ఇరుగు పొరుగువారికి చేయూత ఇవ్వడం మన కర్తవ్యమని సంఘం పదాధికారులు అభిప్రాయపడగా వీరి చర్య స్థానికంగా ప్రశంసలు అందుకుంది.

బాధ్యతలు చేపట్టిన తాలూకా పంచాయతీ ఈఓ



తాలూకా పంచాయతీ ఈఓకు ఆత్మీయ స్వాగతం

శిడ్లఘట్ట, ఆగస్టు 5: తాలూకా పంచాయతీ కార్యనిర్వహణాధికారిగా హేమావతి బాధ్యతలు స్వీకరించారు. తాలూకా పంచాయతీ కార్యాలయంలో ఆమెను శాఖ సిబ్బంది, పీడీఓలు ఆత్మీయంగా స్వాగతించారు. తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి నేతృత్వంలో పుష్పగుచ్ఛం అందించారు. ఈ సంద ర్భంగా ఉద్యోగుల సంఘం తమ గోడు వెళ్లబోసుకున్నారు. వేతనాలు సకాలంలో అందక ఇబ్బంది పడుతున్నామని విన్నవించారు. బాధ్యతలు చేపట్టిన హేమావతి మాట్లాడుతూ తాను గతంలో ప్రైవేట్ సంస్థలో పనిచేశానని, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగం లభించిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ వ్యవస్థకు తేడా ఉందని, తన అవధిలో వేతనాలు జాప్యం కాకుండా చూస్తానన్నారు. ఇదే సందర్భంగా గ్రామ పంచాయతీలో బిల్ కలెక్టర్, గ్రేడ్ 2 కార్యదర్శి, గ్రేడ్ 1 కార్యదర్శి, పీడీఓగా ఎన్నో ఏళ్లు పనిచేసి ఎటువంటి మచ్చలేకుండా రిటైరైన సాదలి పీడీఓ నారాయణమూర్తిని సత్కరించారు. ఈ సందర్భంగా తాలూకా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి, నరేగా డైరెక్టర్ చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ సాంకేతికతపై సీనియర్ సిటిజన్ల శిబిరం



ముగింపు శిబిరంలో ఉత్సాహంగా ఇలా...

దొమ్మసంద్ర, ఆగస్టు 5: ఐఎస్‌బీఆర్ కళాశాలలో ది హ్యాపి ఫాక్స్ క్లబ్, యెస్ బ్యాంక్, రోటరి క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్‌లకు నిర్వహించిన శిబిరం ముగింపు కార్యక్రమం ఆదివారం ఉత్సాహంగా సాగింది. శిబిరంలో పాల్గొన్నవారు ప్రమాణపత్రాల స్వీకరణ వేళ ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ వెళ్లడం అందరిన ఆకట్టుకుంది. 60 ఏళ్లు పైబడినవారికి ప్రతి ఆదివారం సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. మానసిక శారీరక ఆరోగ్యంపై జాగృతిలో యోగా, ధ్యానం పాటించడంతో పాటు చిన్నచిన్న పోటీలు నిర్వహించారు. క్లబ్ ముఖ్యులు సిద్దార్థ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పద్ధతుల గురించి వృద్ధులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐఎస్‌బీఆర్ కళాశాల పాలకమండలి అధ్యక్షుడు మనీశ్ కొఠారి మాట్లాడుతూ సమాన ఆలోచనలు కల్గిన విద్యార్థుల బృందం ది హ్యాపి ఫాక్స్‌క్లబ్‌ను స్థాపించిందని, పలు అపార్ట్‌మెంట్‌లను సందర్శించి సీనియర్ సిటిజన్‌లలో చైతన్యం నింపుతోందన్నారు. వరుసగా పది ఆదివారాలు భిన్నమైన అంశాలపై అవగాహన కల్పించినట్టు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో స్నాతకోత్సవం తరహాలో పాల్గొని ప్రమాణ పత్రాలు అందుకోవం విశేషం. ఐఎస్‌బీఆర్ విద్యాసంస్థ అధ్యక్షుడు ప్రకాశ్, డైరెక్టర్ కవితా, రశ్మి, ఆనంద్‌రామ్, మనోహర్, ఆనంద్ అగర్వాల్, పాలక మండలి లక్ష్మీనారాయణ, నరసయ్య, హ్యాపి ఫాక్స్ క్లబ్ సిద్దార్థ తాండ్లే, హర్షితా బన్యాలి, వినిత్‌జైన్ ముదిత్, మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి అకాడమీ ఆధ్వర్యంలో గ్రూప్-1 కోచింగ్

బెంగళూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వాసవి అకాడమీ ద్వారా ఐఏఎస్, ఐపీఎస్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణా సౌలభ్యం కల్పిస్తున్నట్టు అధ్యక్షుడు ఆర్‌పి రవిశంకర్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. విజయనగర్‌లోని చంద్రా లే అవుట్‌లో యూపీఎస్‌సీ కోచింగ్ తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 2025లో జరిగే యూపీఎస్‌సీ పోటీ పరీక్షల్లో పాల్గొనే వారికి అవకాశం కల్పిస్తామన్నారు. కోచింగ్ క్లాస్‌లు సంపూర్ణంగా ఉచితమని ఏ సామాజికవర్గానికి చెందినవారైన సంస్థ నిబంధనల ప్రకారం అడ్మిషన్ పొందవచ్చునన్నారు. ఆసక్తిగల వారు వాసవి అకాడమీ నిర్వహించే మౌఖిక, రాత పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. 8నెలలపాటు కొనసాగే శిక్షణలో మాజీ, ప్రస్తుత ఐఏఎస్ అధికారులచే మార్గదర్శకాలు ఉంటాయన్నారు. ఈనెల 25కు దరఖాస్తుల స్వీకరణకు గడువు కాగా ప్రవేశ పరీక్షలు సెప్టెంబరు 1న జరుగుతాయన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల వారి లక్ష్యం సాధించేదిశగా శిక్షణలు ఇస్తామన్నారు ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

8నుంచి బీఎస్ఏ అత్యాధునిక యంత్రాల సాంకేతిక ప్రదర్శన

బెంగళూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కలప యంత్రో పకరణాల తయారీలో విశ్వవ్యాప్తంగా పేరొందిన బీఎస్ఏ కంపెనీ ఈనెల 8నుంచి బీఎస్ఏ ఇన్‌సైడ్ పేరిట ప్రదర్శనలు ఏర్పాటు చేసింది. కలప, గాజు, గ్రానైట్ వంటి వస్తువులను సంస్కరించేందుకు ఉపయోగించే అత్యాధునిక యంత్రాలు, సాంకేతికతను తిలకించే అవకాశం ఉంది. రాజధానిలో కొత్తగా నిర్మించిన పార్లమెంటు భవనానికి తలుపులు, బల్లలతోపాటు ఇంటీరియర్ డెకొరేషన్‌కు సంబంధించి కార్యాచరణ జరిపిన బీఎస్ఏ రోవర్ - జే సీఎన్‌సీ యంత్రాన్ని ప్రదర్శించనున్నారు. ది అక్రాన్ 1300, అక్రాన్ 1400 పేరిట మేడ్ ఇన్ ఇండియా రూపకల్పనలో తయారైన యంత్రాలను వీక్షించవవచ్చునని బీఎస్ఏ ఇండియా సీఈఓ సయ్యద్ అహ్మద్ తెలిపారు. నార్సీ గ్రూప్ సంస్థల ఎండీ నార్సీ డి కొలారియా, జగదీశ్ కొలారియా, గోపాల్ ద్వివేది, రాహుల్ మెహతా, ఉదయ్ కెనడియన్ ఉడ్ డాక్టర్ జిమ్మీ థామస్‌లు పాల్గొన్నారు.

9నుంచి ఆసియా జ్యువెల్స్ షో



నగలతో మోడల్స్

బెంగళూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసంలో పండుగల సీజన్‌కు మగువలు మెచ్చేలాంటి డిజైన్‌లతో ఏసియా జ్యువెల్ షో ఈ నెల 9న ప్రారంభిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో అందాలభామలు నగల ప్రదర్శనలు ఇచ్చారు. ఏసియా జ్యువెల్స్ షో నిర్వాహకులు హరీశ్ మాట్లాడుతూ నగరంల 50వ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. మూడు రోజులపాటు ప్రదర్శన కొనసాగుతుందన్నారు. దేశంలోని ప్రముఖమైన జ్యువెల్స్ సంస్థలు షోలో పాల్గొంటున్నాయన్నారు. బెంగళూరుకు చెందిన గజరాజ్ జ్యువెల్స్, నిఖర్, సృష్టి, సింహ, ఎంపి, త్రీ దియా, గణేశ్‌లతోపాటు ఢిల్లీకి చెందిన సెహగల్, ముంబైకు చెందిన హేమ కొఠారి, జైపూర్‌కు చెందిన సునిల్ వంటి బ్రాండ్ సంస్థలు పాల్గొంటాయన్నారు. అందాలభామలు పలు రకాల నగలను ప్రదర్శించారు.

మగువలు అందంతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి



ఒరేన్ శాఖ ప్రారంభంలో మిస్ యూనివర్స్ కర్ణాటక అవని తదితరులు

బెంగళూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మగువలు అందంతోపాటు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని మిస్ యూనివర్స్ కర్ణాటక అవనికాక కుర్పిభట్ అభిప్రాయపడ్డారు. కనకపుర రోడ్డులో ఒరేన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ వెల్‌నెస్ బ్యూటీ కేంద్రాన్ని ప్రారంభించారు. సంస్థ ముఖ్యులు ప్రాంజల్‌కుమార్, డైరెక్టర్ అమిత్‌కుమార్, సంజీవకుమార్ పాల్గొన్నారు. ఒరేన్ సంస్థ 15ఏళ్లుగా బ్యూటీ మార్కెటింగ్ చేస్తోందని 120 కేంద్రాలు ఉన్నాయన్నారు. 200కుపైగా కంపెనీలు సెలూన్‌లతో సంబంధాలు ఉన్నాయన్నారు.